**గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ**

**గ్రామీణాభివృద్ధి శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.హౌస్ 2వఅంతస్తు, విజయవాడ**

ఫైల్ నెం.129/SERP/(YSRPK)/2023 తేది.28.04.2023

సర్క్యులర్

**విషయం :** సెర్ప్- వై.యస్.ఆర్.పెన్షన్ కానుక – పింఛను నగదు విత్ డ్రా పై సూచనలు జారీ చేయుట – గురించి.

**సూచిక :** మెమో నెం. 1148399 /RD I/A1/2022,dt.09.09.2022

******

పై సూచికల వై.యస్.ఆర్. పెన్షన్ కానుక అమలు పై సూచనలు జారీ చేయుట మైనది. పేరా 4.4 ప్రకారము పింఛను నగదు గ్రామ వార్డు సచివాలయం ఖాతాకి ప్రతి నెల ఆఖరిన జమ చేయుడం జరుగుతున్నది. జమ చేసిన నగదు పంచాయితీ సెక్రటరీ వారు గ్రామీణ ప్రాంతములో మరియు వార్డు అడ్మిన్ సెక్రటరీ వారు పట్టణ ప్రాంతములో Drawing officer గా వ్యవహరిస్తున్నారు.

ప్రతి నెల 1750 కోట్ల రూపాయలను పింఛను పంపిణీకి ప్రభుత్వం నిధులను గ్రామ మరియు వార్డు సచివాలయంకి జమచేయడం జరుగుతుంది. నగదును వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గ్రామీణ ప్రాంతములో, వార్డు వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీ పట్టణ ప్రాంతములలో బ్యాంకుకు **ఒకరు వెళ్ళి** నగదు విత్ డ్రా చేయుట జరుగుతుంది. కొన్ని గ్రామ సచివాలయాలో నగదు విత్ డ్రా చేసి సచివాలయంనకు వెళ్ళుతున్నప్పుడు నగదు దొంగతనము (Theft ) చేయడం జరుగుతున్నది. దీని వల్ల ప్రభుత్వం నిధులు వృధా అవుతున్నాయి.

కావున పింఛను నగదు  విత్ డ్రా చేయుటకు పంచాయితీ కార్యదర్శి మరియు వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గ్రామీణ ప్రాంతము లో వార్డు అడ్మిన్ సెక్రటరీ మరియు వార్డు  వెల్ఫేర్   డెవలప్మెంట్ సెక్రటరీ **ఇద్దరు** బ్యాంకుకి వెళ్ళి పింఛను నగదు విత్ డ్రా చేయువలిసినదిగా ఆదేశించడమైనది మరియు బ్యాంకులో నగదు విత్ డ్రా చేసి వాలంటీర్లు నగదు పంపిణీ చేసే వరకు తగు జాగ్రత్త లు  తీసుకొన వలెను.  నగదు బాధ్యత ఇద్దరు వహించవలెను.

యం.పి.డి.ఓ,మునిసిపల్ కమిషనర్ వారు పింఛను నగదు విత్ డ్రా లను పర్యవేక్షణలో చేయవలసినదిగా కోరడమైనది.

ముఖ్య కార్య నిర్వహణాధికారి

టు

అందరు గ్రామ వార్డు సచివాలయం పంచాయితీ సెక్రటరీలకు,

అందరు యం.పి.డి.ఓ, మునిసిపల్ కమిషనర్ వారికి,

అందరు  జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వారికి

Signed by A Md Imtiaz I A
S
Date: 28-04-2023 20:57:27
Reason: Approved